తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

శుక్రవారం 20 ఫిబ్రవరి 2026 | పేజీలు : 8

Follow :




## ప్రభుత్వ భూములు, డ్రైనేజీల కబ్జా

# పట్టించుకోని అధికారులు



**మాడుగులపల్లి మండలం పాములపాడులో ఆక్రమణదారుల ఆగడాలు**

**మురుగునీరు రోడ్లపైనే వ్యాధుల భయంతో గ్రామస్థుల విలవిల**

**మాడుగులపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 19 జనంసాక్షి:** నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం పాముల పాడు గ్రామంలో ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కరువైంది. గ్రామంలోని విలువైన ప్రభుత్వ భూములతో పాటు, చివరకు ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన డ్రైనేజీ (మురుగు నీటి కాలువలను) సైతం కబ్జాదారులు వదలడం లేదు. ఇంత జరుగుతున్నా స్థానిక రెవెన్యూ, పంచాయతీ అధికారులు చూసీచూడనట్టు వ్యవహరి స్తుండ టంపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**డ్రైనేజీల కబ్జాతో నరకప్రాయం**

గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఉన్న మురుగు నీటి కాలువలను కొందరు వ్యక్తులు యథేచ్ఛగా ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. కాలువలు పూడ్చివేయడంతో మురుగు నీరు వెళ్లే దారి లేక రోడ్లపైనే నిలుస్తోంది. దీనివల్ల గ్రామం అంతా దుర్వాసన వెదజల్లుతోంది. నిలిచిన మురుగు నీటితో దోమలు వృద్ధి చెంది, చిన్న పిల్లలు, వృద్ధులు అంటువ్యాధుల బారిన పడుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం కబ్జాదారులకు వరం**

ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతున్నా, డ్రైనేజీలు కబ్జాకు గురవుతున్నా అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది అధికారులు క్షేత్రస్థాయికి వచ్చి పరిశీలించక పోవడం వెనుక కబ్జాదారులతో ఉన్న లోపాయికారి ఒప్పందాలే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు చూసీచూడనట్టు వ్యవహరి స్తుండటంతో కబ్జాదారులు మరింత రెచ్చిపోతున్నారు అని వారు వాపోతున్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో విఫలమైన స్థానిక అధికారులపై చర్యలు తీసుకోవాలని, వెంటనే పాములపాడులో కబ్జాకు గురైన డ్రైనేజీలను, ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.

## ధర్వేశిపురం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

**క్షతగాత్రుడిని అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించిన జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**

**కనగల్లు, ఫిబ్రవరి 19 (జనంసాక్షి)** మండలంలోని ధర్వేశిపురం శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ సమీపం లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగి చికిత్స కోసం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసు కుంది. ప్రమాదానికి గల కారణాలు ఇలా ఉన్నాయి. కనగల్లు గ్రామానికి చెందిన ఎటె లి. పరుశురాం (28) తన కుటుంబ సభ్యులు అనారోగ్యం తో నల్లగొండ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చుల కోసం కొంత డబ్బుల ను సర్దుబాటు చేసుకుని ఇంటి వద్ద నుండి బైకుపై వెళుతున్న క్రమంలో ధర్వేశిపురం వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ సమీపంలో బైక్పై ఉన్న పరుశురాం ను గుర్తుతెలియని వాహనం ప్రమాదవశాత్తు ఢీకొట్టడంతో అకస్మాత్తుగా రోడ్డుపై పడగా తలకు బలమైన గాయం తగిలి తీవ్రంగా రక్తం కారుతూ స్పృహ కోల్పోయినాడు. జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ కొండమల్లేపల్లి లోని రైతు సదస్సును ముగించుకొని నల్లగొండకు తిరుగు ప్రయాణంలో ప్రమాద సంఘటన ను గమనించిన కలెక్టర్ వెంటనే తన కాన్వాయి ని ఆపి పోలీసులకు, 108 అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించి వారి సహాయంతో క్షతగాత్రుడు పరుశరామునుచికిత్స కోసం ఆస్పత్రికి తరలిస్తుండగా అప్పటికే చనిపోయినట్లు ప్రాథమిక సమాచారం. మృతుడికి (2) కుమారులు, (1) కుమార్తె ఉన్నారు. స్థానిక ఎస్ఐ రాజీవ్ రెడ్డి ప్రమాదానికి గల వివరాలను సేకరించి, మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.





## పేదవాడి సొంతింటి కల నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే బత్తుల

**మిర్యాలగూడ (ఫిబ్రవరి 20)జనంసాక్షి :** రాష్ట్రంలో ప్రతి పేదవాడి సొంతింటి కల ను నిజం చేసి ఇది పేదవాడు ఆత్మ గౌరవంతో బతికేలా చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఈరోజు నియోజకవర్గంలోని మిర్యాలగూడ, వేములపల్లి మండలాలలో ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడత లబ్ధిదారులు నిర్మించుకున్న నూతన గృహాలను వారు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రతి పేద వాడి సొంతింటి కల నెరవేరేలాగా ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో జీవించే లాగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 3,500 మంజూరు చేయడం జరిగింది అన్నారు మొదటి విడతలో మంజూరైన ఇండ్లు నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఏప్రిల్ నెలలో రెండో విడతలో పట్టణాలలో 2500 ఇండ్లు, గ్రామాలలో మరో 3500 ఇల్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు మూడు సంవత్సరాల కాలంలో మిగతా 2లో

## మామ్ ఎక్స్‌ప్రెస్ టోల్ ప్లాజా నిర్లక్ష్యం

# కూలీల ప్రాణాలతో చెలగాటం!

**భద్రతా కార్డులు, ఇన్సూరెన్స్ లేని బతుకులు..**

**యాజమాన్యంపై మండిపడుతున్న బాధితులు**

కనీసం హెచ్చరిక బోర్డులు గానీ, బారికేడ్లు గానీ ఏర్పాటు చేయకపోవడం వల్లే ఈ ఘోరం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు వాపోతున్నారు. ఈ ప్రమాదం నేపథ్యంలో టోల్ ప్లాజా వద్ద పనిచేసే

మిగతా 2లో




**మాడుగులపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 19 జనంసాక్షి :** నార్కట్‌పల్లి-అద్దంకి హైవేపై మాడుగులపల్లి మండల కేంద్రంలో జరిగిన మిర్యాలగూడ మండలం గూడూరు దగ్గర ఘోర ప్రమాదం టోల్ ప్లాజా యాజమాన్యం యొక్క అట్టడుగు భద్రతా ప్రమాణాలకు అద్దం పడుతోంది మామ్ ఎక్స్‌ప్రెస్ టోల్ ప్లాజా పరిధిలో పనిచేస్తున్న కూలీలపైకి లారీ దూసుకెళ్లిన ఘటనలో పలువురు ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుండటం స్థానికంగా తీవ్ర ఆగ్రహాన్ని కలిగిస్తోంది.

**డబ్బు వసూళ్లపై ఉన్న శ్రద్ధ ప్రాణాలపై లేదా?**

హైవేపై పనులు జరుగు తున్నప్పుడు కనీస భద్రతా నియమాలు పాటించడంలో టోల్ ప్లాజా యాజమాన్యం పూర్తిగా విఫల మైందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి వాహనదారులను అప్రమత్తం చేసేందుకు



# క్యాలెండర్ ఆవిష్కరణలో ఎస్సై విజయసింహారెడ్డి

**○ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేసేదే పత్రిక విధానం**

**○టి డబ్ల్యూజేఎఫ్ క్లబ్ అధ్యక్షుడు కుంజా వెంకట్ సమక్షంలో ఆవిష్కరణ!**




**అన్నపురెడ్డిపల్లి ఫిబ్రవరి 19 (జనంసాక్షి)** ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి మేల్కొల్పి విధానంలో మీడియా మొదటి స్థానంలో ఉంటుందని ఎలాంటి రహస్యాన్ని అయినా బట్టబయలు చేసి నిర్భయంగా బయటపెట్టి స్వతంత్రంగా మాట్లాడే విధానం ఒక మీడియాకే సొంతం అని క్యాలెండర్ ఆవిష్కరణలో భాగంగా అన్నపరెడ్డిపల్లి ఎస్సై విజయసింహారెడ్డి కొనియాడారు. అన్నపరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ నందు గురువారం జనం సాక్షి క్యాలెండర్ ఆవిష్కరణ ఎస్సై విజయసింహ రెడ్డి చేతుల మీద ఘనంగా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో నిజాయితీగా మంచి కథనాలను ప్రజలకు చేరవేసే సందర్భంలో మీడియా ప్రధాన పాత్ర వహిస్తుందని అలాగే అనేక సంఘటనలో నేనున్నానంటూ ముందుకు ప్రయాణం చేస్తే ప్రజల సమస్య లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మేల్కొల్పి పని చేయించే సత్తా మీడియాకు కలిగి ఉంటుందని తెలిపారు అలాగే టిడబ్ల్యూజే ఎఫ్ క్లబ్ అధ్యక్షుడు కుంజా వెంకట్ మాట్లాడుతూ ప్రధాన పాత్రగా మీడియా ఊహిస్తుందని సామాన్యుల చెంత ఉంటూ అనేక ఉద్యమాలలో ప్రధాన పాత్ర వహిస్తుందని అలాగే మారుమూల ప్రాంతాల్లో ఏ చిన్న సమస్య అయినా మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి మీడియా మిత్రులు అటువంటి వాటిపై పోరాటాలు కొనసాగించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా ప్రయాణం చేస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలో మీడియా ప్రధాన పాత్ర వహిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఈలప్రోలు వీర రాఘవులు ( జనం సాక్షి ), గుడిమెట్ల రమేష్( ప్రజా దర్బార్ ), ఆకుల శివ( ప్రజా వారది ), నున్నా బుజ్జి కృష్ణ( ప్రజా జ్యోతి ), కురం సురేష్ ( జనం స్ఫూర్తి ), వీరబోయిన సీతారాములు ( నవ భూమి ), దారా ప్రవీణ్ ( ప్రజావాణి), వేముల రాకేష్ ( నిఘా న్యూస్), బానోవత్ నాగు( కాకతీయ), తదితరులు పాల్గొన్నారు.

సీతారామ ప్రాజెక్ట్ కాలువతో రైతులకు మరో దెబ్బ

# మా భూములు రక్షించండి

**లింక్ కాలువ ఆపివేయండి : రైతులు**



**అన్నపురెడ్డిపల్లి ఫిబ్రవరి 19 (జనంసాక్షి)** సీతారామ ప్రాజెక్టు కాలువలో భూములు కోల్పోయి కోలుకోకముందే రైతులకు మరో దెబ్బ తగిలింది అని నర్సాపురం (రాజాపురం) గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని రాజాపురం గ్రామంలో నర్సాపురం రెవెన్యూ పరిధిలో (11 ఆర్ -ఆర్ యం 1 ) చిన్న కాలువ రావడంతో గ్రామ రైతులు అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ ఆయన స్వగ్రహంలో కలిసి కాలవ ఆపివేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు గతంలో భూములు మెయిన్ కాలవలో పోయినాయి అని ఇప్పుడు ఉపయోగం లేని చిన్న లింక్ కాలువ వలన నర్సాపురం రెవెన్యూ పరిధిలో గల సుమారు 18 ఎకరాలు భూములు మళ్ళీ కోల్పోతున్నారు అని ఆది కూడా వరి పొలాల్లోకి వచ్చి మధ్యలో ఆగిపోతుంది అని దీని వలన ఎవరికి ఉపయోగం లేదని విన్నవించారు. ఈ రెవెన్యూకి రాముడు చెరువు,పెద్దమ్మ చెరువు రెండు చెరువులు ఉన్నాయి అని ఆ రెండు చెరువులకు లింక్ కాలువ ఇవ్వడం వలన రైతులకు మేలు జరిగి ఎవరికి భూ నష్టం జరగదు అని ఆవేదన వ్యక్తం చేశారు. లింక్ కాలువలో భూమి కోల్పోయే రైతులు అందరూ చిన్న సన్నకారు రైతులు అని చెరువుల నీటి పారుదల వున్న వాటి క్రింద లింక్ కాలువ ఇవ్వడం వలన రైతులకు ఎటువంటి మేలు జరగకపోగా భూమి కోల్పోయి రైతులు బజారన పడే పరిస్థితి వస్తుంది అని చిన్న లింక్ కాలువలను ఆపివేసి రెండు చెరువు లకు నీళ్లు ఇచ్చే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెంకట రామిరెడ్డి,అత్మ కమిటీ సభ్యులు దుబాకుల రాము,బన్నె ఏసు బాబు, జగదీష్, కృష్ణారెడ్డి,అరుణ,కేశవ రెడ్డి, రంగారెడ్డి, కంచ ప్రసాద్, కేశవులు, సంజీవరెడ్డి, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## మామ్ ఎక్స్‌ప్రెస్ టోల్ ప్లాజా నిర్లక్ష్యం కూలీల ప్రాణాలతో చెలగాటం!

కార్మికులు స్థానికులు యాజమాన్యం ముందు కీలక డిమాండ్లను ఉంచారు.? భద్రతా కార్డులు (సేఫ్టీ కార్డ్స్ ) విధి నిర్వహణలో ఉన్న ప్రతి కూలీకి అధికారికంగా భద్రతా గుర్తింపు కార్డులు జారీ చేయాలి.పక్కా ఇన్సూరెన్స్ హైవేపై ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న కూలీలందరికీ మామ్ ఎక్స్‌ప్రెస్ యాజమాన్యమే ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించి, బీమా సౌకర్యం కల్పించాలి ప్రస్తుతం ఆసుపత్రిలో ఉన్న బాధితుల వైద్య ఖర్చులన్నీ యాజమాన్యమే భరించాలి వారి కుటుంబాలకు భారీ నష్టపరిహారం చెల్లించాలి

**యాజమాన్యం బాధ్యత వహించాలి**

టోల్ గేట్ల వద్ద ముక్కుపిండి వసూళ్లు చేసే టోల్ ప్లాజా నిర్వాహకులు, తమ దగ్గర పనిచేసే కూలీల ప్రాణాలకు మాత్రం భద్రత కల్పించడం లేదని కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి సరైన రక్షణ కవచాలు, రిఫ్లెక్టివ్ జాకెట్లు, ఇన్సూరెన్స్ గ్యారెంటీ లేకపోతే పనులు నిలిపివేస్తామని హెచ్చరిస్తున్నారు ?ప్రస్తుతం మిర్యాలగూడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కూలీల పరిస్థితి విషమంగా ఉండటంతో, పోలీసులు ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన టోల్ ప్లాజా యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో పాల్గొన్న ఎంపీడీవో జలంధర్ రెడ్డి

**వలిగొండ మండలం ఫిబ్రవరి 19 (జనంసాక్షి)** వలిగొండ మండలంలోని కంచనపల్లి గ్రామాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక గృహ నిర్మాణ పథకం అయిన ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమం కింద లబ్దిదారూలు కొలిచెలిమి నాగ గృహాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రేసు బుచ్చి రెడ్డి , వార్డు సభ్యులు ,గ్రామ పంచాయతీ కార్యదర్శి హాజరయ్యారు. ఇల్లు నిర్మాణం పూర్తయినందుకు లబ్దిదారులు కొలిచెలిమి నాగ ఆనందం వ్యక్తం చేయగా, తుది విడత నిధుల మంజూరు త్వరితగతిన ఆమోదం పొందేలా చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి హాజరు నమోదు పుస్తకం, స్టాక్ రిజిస్టర్ మరియు సరఫరా చేస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. గర్భిణీ స్త్రీలతో ప్రత్యేకంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులు, అందిస్తున్న పోషకాహారం నాణ్యత, వైద్య సేవల లభ్యత గురించి వివరాలు తెలుసుకున్నారు. గర్భిణీలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవాలని, పరిశుభ్రతను పాటిస్తూ ఉండాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి సొంతింటి కల నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే బత్తుల



రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఇంటిని నిర్మించడమే ధ్యేయమన్నారు. వేములపల్లి మండలం సల్కునూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధిదారులు ×పగిళ్ల నాగమ్మ- దుర్గయ్య , మిర్యాలగూడ మండలం తకెళ్ళపాడు గ్రామానికి చెందిన లబ్ధి దారులు చెవగోని వెంకన్న నూతన ఇందిరమ్మ ఇళ్ళను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మండల కాంగ్రెస్ నాయకులు గుండు నరేందర్ గౌడ్, వేములపల్లి మండల కాంగ్రెస్ నాయకులు రావు ఎల్లారెడ్డి, సలు కనూర్ సర్పంచ్ సతీష్,×తకెళ్ళపాడు సర్పంచ్ చిటికెల సుజాత, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలుకాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## మున్సిపాలిటీ అభివృద్ధికి సహకారం అందిస్తా

❑ ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ ❑ ఎన్నికల హామిని నిలబెట్టుకున్న ఇ ఎల్ వి భాస్కర్ ❑ 18 వ వార్డులో నీటి బోరు ఏర్పాటు



**చౌటుప్పల్, ఫిబ్రవరి 19(జనంసాక్షి)** మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ తెలిపారు. గురువారం ఆయన 18వ వార్డులో ప్రజల తాగునీటి కష్టాలను తీర్చేందుకు సొంత ఖర్చుతో కొత్త బోరు బావిని వేయించారు. గత మున్సిపల్ ఎన్నికల సమయంలో 18వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్ గెలుపు కోసం సహకరించిన భాస్కర్, ఆ సమయంలోనే ఒక హామీ ఇచ్చారు. "నువ్వు గెలిచి వస్తే వార్డు అభివృద్ధికి నా వంతు తోడ్పాటు అందిస్తాను, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో అండగా ఉంటాను" అని భరోసా ఇచ్చారు. అందులో భాగంగానే, వార్డులో నెలకొన్న తీవ్రమైన నీటి ఎద్దడిని కౌన్సిలర్ సురేష్ ఆయన దృష్టికి తీసుకెళ్లగా, తక్షణమే స్పందించి బోరు వేయించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు త్వరలోనే వార్డులో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వార్డులో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. మున్సిపాలిటీలోని ఏ వార్డులో సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావచ్చని ఆయన తెలిపారు.పట్టణ కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రి 100 పడకల విస్తరణను ప్రభుత్వం, మున్సిపల్ పాలకవర్గం ప్రత్యేక శ్రద్ధ వహించి వచ్చే మూడు నెలల్లో పనులు పూర్తి చేయాలని కోరారు మెరుగైన వైద్యం అందక సామాన్య ప్రజలు హైదరాబాద్ వంటి నగరాలకు పరుగులు తీయాల్సి వస్తోందని, వర్షాకాలం లోపే ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే స్థానికులకు పెద్ద ఊరట లభిస్తుందని అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి అనే మూడు అంశాలు ప్రతి పేదవాడికి అందాలన్నదే ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ప్రధాన సంకల్పమని ఆయన తెలిపారు. కౌన్సిలర్ బుడ్డ సురేష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఓట్లు వేసిన ప్రజల కోసం ఇ ఎల్ వి భాస్కర్ ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, సొంత నిధులతో వార్డు సమస్యలను పరిష్కరిస్తున్న భాస్కర్ కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వార్డులో ఏర్పాటు చేసిన కౌన్సిలర్ ఆఫీసును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన మున్సిపల్ చైర్మన్ కు సన్మానం

**వలిగొండ మండలం ఫిబ్రవరి 19 (జనంసాక్షి)**

వలిగొండ మండలం కేంద్రంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి రవి శ్రీవాణి నూతనంగా ఎన్నికైన తర్వాత మొదటిసారి వలిగొండకు వచ్చిన సందర్భంగా వలిగొండ మండల బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బోళ్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దయ్యాల శ్రీశైలం, తెలంగాణ ఉద్యమకారులు శీలం స్వామి, పబ్బు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ నాయకునికి ఘన నివాళులు

**కనగల్లు, ఫిబ్రవరి 19 (జనంసాక్షి)**

సిపిఐ సీనియర్ నాయకులు కురంపల్లి గ్రామ వాసు దోటి పాండురయ్య దశదిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ సిపిఐ జిల్లా కార్యదర్శి నెలికంటి సత్యం హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి జోహార్లు చేశారు. ఆయన వెంట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, బొలుగూరి నరసింహ, బొమ్మ గాని ప్రభాకర్, కురంపల్లి గ్రామ సర్పంచ్ ఓర్సు పెంటయ్య మండల కార్యదర్శి గంట సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు జోగు సురేందర్, గుర్రం వెంకటరెడ్డి, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, గ్రామస్తులు దోటి యాదయ్య, దోటి శ్రీను, కావలి యాదయ్య, బోగరి వెంకన్న, వలికి వెంకటేశం సైబర్ క్రైమ్ సీఐ డీ సతీష్ కుమార్ తలారి ఈశ్వరయ్య, లచ్చయ్య,కుటుంబ సభ్యులు ఉన్నారు.



## మున్సిపల్ చైర్‌పర్సన్‌కు లారీ అసోసియేషన్ ఘన సన్మానం

**కోదాడ, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):**



కోదాడ మున్సిపాలిటీ నూతన చైర్‌పర్సన్‌గా ఎన్నికైన ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు దంపతులను కోదాడ లారీ అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. గురువారం పట్టణంలోని వారి నివాసంలో అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుసుమ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టడం పట్టణానికి గర్వకారణమని, ఆమె నాయకత్వంలో కోదాడ మున్సిపాలిటీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దబడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టణ ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. అదేవిధంగా తమ అసోసియేషన్ నాయకులు ఐదుగురు కౌన్సిలర్లుగా ఎన్నిక కావడం తమకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. కొత్తగా ఎన్నికైన పాలకవర్గం కోదాడ పట్టణ ప్రజల ఆకాంక్షాలు నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు తూనం కృష్ణ, సెక్రటరీ యలమందల నరసయ్య, వైస్ ప్రెసిడెంట్ చంద్రమౌళి, కోశాధికారి జానీ బాబా, జాయింట్ సెక్రటరీ కోటేశ్వరరావు, సామా వెంకట్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా గౌరవ అధ్యక్షులు పైడిమర్రి వెంకటనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రామారావు రాష్ట్ర చైర్మన్ రామినేని శ్రీనివాస్, పెద్ది అంజయ్య, దొంగరి శ్రీను, గౌస్,తోట శ్రీను, గుండపునేని నాగేశ్వరరావు, విలాసకవీ నరసరాజు, ఆవుల బాబు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలతో గుణాత్మక విద్య

**సూర్యాపేట(జనంసాక్షి):**



సూర్యాపేట పట్టణంలోని రాజీవ్ నగర్ ప్రభుత్వ పాఠశాలకు ప్రముఖ న్యాయవాది ఎం.శైలజ ఈశ్వర్ కుమార్ దాతగా స్పందించి త్రిశక్తి మహిళా గ్రూప్ ఆధ్వర్యంలో మూడు లక్షల రూపాయల వ్యయంతో మూత్రశాలలు, మరుగుదొడ్లు,భవన ఆధునీకరణను నిర్మించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రూప కళ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా సూర్యాపేట మండల విద్యాధికారి శేషగాని శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు కల్పించినప్పుడే విద్యార్థులు బోధన పట్ల ఆసక్తి పెంచుకొని గుణాత్మక విద్యను పొందుతారని తెలిపారు. అతిథులుగా హాజరైన నాయకులు పెద్దిరెడ్డి రాజా, ఏ.రవిబాబు, దేవాలయాల ప్రధానార్చకులు వేణుగోపాల చార్యులు, మురళీధరాచార్యులు మాట్లాడుతూ బాలల అభ్యున్నతికి ముందుకు వచ్చిన ఈశ్వర్ కుమార్ దంపతులను అభినందించారు.చిన్నారులు సంస్కారం, ఏకాగ్రతతో విద్యనభ్యసించాలని కోరారు.త్రిశక్తి వనిత అధ్యక్షురాలు పసుమర్తి జ్యోతి కృష్ణమూర్తి, సామాజికవేత్త గుండా రమేష్ మాట్లాడుతూ కార్పొరేట్ తరహాలో పాఠశాలను నిర్వహించడం ప్రశంసనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శంకర్ ప్రసాద్, వల్లెం శేఖర్, మహిళా ఉపాధ్యాయులు,రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## రెడ్ బుక్ డే ను జయప్రదం చేయాలి

### సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

**సూర్యాపేట(జనంసాక్షి):**

ఈ నెల 21న రెడ్ బుక్ డే సందర్భంగా అమెరికా సామ్రాజ్యవాదం అనే అంశంపై జిల్లా వ్యాప్తంగా కార్యకర్తలు అధ్యయనం చేసి, ఈ అంశంపై చర్చించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు.గురువారం మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న రెడ్ బుక్ డేను సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో అమెరికా సామ్రాజ్యవాదం పై చర్చిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి. అబ్బాస్ హాజరవుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పాల్గొన్నారు.

## దాతకు సన్మానం

**వలిగొండ మండలం ఫిబ్రవరి 19 (జనంసాక్షి)**

వలిగొండ మండలంలోని వేములకొండ గ్రామంలో అయోధ్య రామయ్య గుడి మండపం స్లాబ్ దాత వేములకొండ మత్స్యగిరి గుట్ట మాజీ చైర్మన్ కేసిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి కి గ్రామ సర్పంచ్ ఏర్పుల వెంకటేష, ఉప సర్పంచ్ అంబటిసాయికుమార్, వార్డ్ మెంబర్స్ గ్రామ నాయకులు గ్రామ ప్రజలు సన్మానం చేయడం జరిగింది .అన్నదాత కేశిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, కేశిరెడ్డి రాధిక ధ్వజస్తంభం చేశారు. కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించ బడుతుంది.



# సీసీ రోడ్డుకు శంకుస్థాపన ఎమ్మెల్యే కుంభం

**వలిగొండ మండలం ఫిబ్రవరి 19 (జనంసాక్షి)**

వలిగొండ పట్టణంలో వలిగొండ నుండి లింగరాజు పల్లి రోడ్డు శివాలయం నుండి గుట్ట కింది వరకు 50 లక్షల తో మంజూరైన సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభనీ అనిల్ కుమార్ రెడ్డి .జాతీయ గ్రామిణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణమునకు వలిగొండ పట్టణంలో శంకుస్థాపన.. వలిగొండ పట్టణంలో రోడ్డు పనుల విస్తరణ పనులను పరిశీలించి రోడ్డు పనులను త్వరితగతున పూర్తి చేయాలని అధికారులకు సూచించి రోడ్డు విస్తరణ పనులను పరిశీలించి రోడ్డు ఇరువైపుల ఉన్న డబ్బలను తొలిగించి వారికి శాశ్వత మడిగలు కట్టించి వారికి అందుబాటులోకి తెస్తామని చెప్పడం జరిగింది.. ఈ కార్యక్రమంలో అధికారులు,సర్పంచ్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా చెక్కు అందజేత

**నూతనకల్ ఫిబ్రవరి 19( జనంసాక్షి)**

మండల కేంద్రానికి చెందిన షేక్ అబ్దుల్లా ఇటీవలి కాలంలో గుండెపోటుతో మరణించడం జరిగింది 11 నెలల క్రితం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో సంవత్సరానికి ? 21803 రూపాయల పాలసీ తీసుకోవడం జరిగింది ఆయన గత రెండు నెలల క్రితం చనిపోగా నామినిగా ఉన్న భార్య షేక్ అప్సరి బేగం పేరున ? 3,54,096/ రూపాయలు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ భీమా చెక్కును నూతనకల్ ఎస్సై నాగరాజు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వరంగల్ డీజీఎం గంగుల సతీష్ కుమార్ తో కలిసి గురువారం చెక్కును ఆమెకు అందజేశారు.ప్రతి కుటుంబం లైఫ్ ఇన్సూరెన్స్ చేసుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచులు మహేశ్వరం మల్లికార్జున్, అనంతుల శ్రీనివాస్ గౌడ్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఉద్యోగులు డిఎం భరత్ , ఖీభరత్ కుమార్ డెవలప్మెంట్ ఆఫీసర్ బింగి మమత సుధాకర్, ఉస్మాన్, సేల్స్ ఆఫీసర్ అనంతుల శ్రీనివాస్, మల్యాల రాములు, బూడిద మురళి, రాజు, బాలకృష్ణ, జటంగి లోకేష్, దామోదర్ నాయక్, సుధాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

సూర్యాపేట(జనంసాక్షి):

అంగన్వాడీ కేంద్రాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించే పౌష్టికాహారంతోనే పిల్లలు ఆరోగ్యంగా ఉండవచ్చని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోలగాని బాలు గౌడ్, 21వ వార్డు కౌన్సిలర్ బోలగాని వీణ సురేష్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రం 21వ వార్డు జమ్మిగడ్డ సెక్టార్ పరిధిలోని అంగన్వాడి సెంటర్‌లో అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమంను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు, తల్లిదండ్రులు పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం మూడు సెంటర్ల విద్యార్థులకు పలకలను పంపిణీ చేశారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ వీణను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు గాలి ప్రవీణ, బాణాల పద్మ, జిల్లా శశికళ, ఆయాలు సాలేహ,మంగ ,లలిత, మున్సిపల్ ఆర్పీలు శకుంతల, శ్రీవిద్య, ఆశ వర్కర్ బైన భాయి తదితరులు పాల్గొన్నారు.

## అనుముల పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



హాలియా, ఫిబ్రవరి 19 జనంసాక్షి:

స్థానిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ బాధ్యతలను స్వీకరించి విధులను సమర్థంగా నిర్వహించారు. కలెక్టర్‌గా సునీత, జిల్లా విద్యాధికారిగా శిల్ప, మండల విద్యాధికారిగా మేఘన, పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా సిద్దు తమ తమ బాధ్యతలను చక్కగా నిర్వర్తించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు, ఉపాధ్యాయులు మధు, విజయలక్ష్మి, యశోద, మమత, సత్యనారాయణ, యమునా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని వారు తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.



### పదవి బాధ్యతలు స్వీకరించిన

# మున్సిపల్ నూతన పాలకవర్గం

### విజయోత్స ర్యాలీలో పాల్గొన్న పట్టణ ప్రజలు

దేవరకొండ,ఫిబ్రవరి 19(జనంసాక్షి)



దేవరకొండ మున్సిపాలిటీ నూతన పాలకవర్గ బాధ్యతల స్వీకరణ సందర్భంగా గురువారం పట్టణంలోని విజయోత్సవ ర్యాలీ ,భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలు నాయక్,డి సి సి పున్న కైలాష్ నేత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ నూతన చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిల్ సభ్యులకు పదవీ బాధ్యతలు చేపట్టిన వారికి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన విశ్వాసం గెలుపుగా మారిందని, ఇది ప్రజాస్వామ్య విజయమని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు వంటి అంశాల్లో వేగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల ఆశలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు.ఈ విజయం కార్యకర్తల అంకితభావం, నాయకత్వం, ప్రజా దైవ మద్దతు వల్లే సాధ్యమైందని అన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని నాయకులకు సూచిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి సహకార బ్యాంకు బీమా చెక్కు అందజేత

హాలియా, ఫిబ్రవరి 19 జనంసాక్షి:



హాలియా, ఫిబ్రవరి 19: ఇటీవల విద్యుత్ ప్రభావంతో మృతి చెందిన పెద్దవూర మండలం చింతపల్లి గ్రామానికి చెందిన బొంగరాల వెంకటయ్య కుటుంబ సభ్యులకు బీమా కింద ఒక లక్ష రూపాయల చెక్కును అందజేశారు. హాలియాలోని పోచం పల్లి కోపరేటివ్ బ్యాంకులో ఖాతా ఉండటంతో బీమా సౌకర్యం వర్తించింది. గురువారం హాలియా శాఖలో నిర్వహించిన కార్యక్రమంలో న్యాయవాది గొట్టిముక్కల నరేష్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు చెక్కును అందించారు.ఈ సందర్భంగా శాఖాధికారి సంధ్యాల రాజేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంకులో ఖాతా తెరవాలని సూచించారు. అనుకోని సంఘటనలు జరిగినప్పుడు బీమా ద్వారా లభించే ఆర్థిక సహాయం కుటుంబాలకు అండగా నిలుస్తుందని తెలిపారు.



## బాధిత కుటుంబాలకు పరామర్శ..!

○ భరోసా కల్పించిన సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి,సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి

పి.ఏ.పల్లి,ఫిబ్రవరి 19(జనంసాక్షి)

పి.ఏ.పల్లి మండల కేంద్రానికి చెందిన నారాయణదాసు వెంకటయ్య,దేవులపల్లి రామకృష్ణారాజు గురువారం నాడు మృతి చెందారు.సమాచారం తెలిసిన వెంటనే సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీపీ తేర సత్యనారాయణ రెడ్డి,స్థానిక సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి గ్రామానికి చేరుకుని వారి మృతదేహాలపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబీకులు అధైర్యపడొద్దని, అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఆయన వెంట ఉప సర్పంచ్ కట్టెబోయిన వెంకటయ్య,బొల్లి గోర్ల కొండలు,వార్డ్ మెంబర్లు పోతెం చైతన్య శంకర్, నారాయణ దాసు శీను,మల్లికార్జున్,శ్రీనివాస్ రెడ్డి, చల్ల కృష్ణ,చంటి,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ టీ సి ఆదర్శ ఉద్యోగులకు ప్రగతి చక్ర అవార్డులు



దేవరకొండ, ఫిబ్రవరి 19(జనంసాక్షి)

దేవరకొండ ఆర్టీసీ డిపోలో ఉత్తమ సేవలు అందిస్తున్న ఉద్యోగులకు "ప్రగతి చక్రం పురస్కారాలు" డిపో మేనేజర్ విజయకుమారి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రయాణికుల పట్ల మర్యాద, అంకితభావంతో ఓపిక, సహనంతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు, పురస్కారాలు అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఇకముందు కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి డిపోకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. డిపోలో పనిచేస్తున్న అందరి సమిష్టి కృషితోనే ఇది సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పదాల సైదులు, ఎంఎఫ్ వెలుగు కృష్ణయ్య, వెల్ఫేర్ ఫోర్డ్ మెంబర్స్ పాపరాజు, సమద్, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# రామడుగులో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సభ

హాలియా, , ఫిబ్రవరి 19 జనం సాక్షి:




కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమం భాగంగా రామడుగు రైతు వేదికలో రైతులకు అవగాహన సభ నిర్వహించారు.ఈ సభలో మండల వ్యవసాయ అధికారి ఎం. వెంకన్న మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేపట్టడం ద్వారా నేల సారాన్ని, ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవచ్చని తెలిపారు. రసాయన పదార్థాల వినియోగాన్ని తగ్గించడం వల్ల పంటలు ఆరోగ్యవంతంగా పండడమే కాకుండా, ప్రజల ఆరోగ్యాన్ని కూడా సంరక్షించవచ్చని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపికైన ప్రతి గ్రామం నుంచి ఇద్దరు కృషి సహాయకులు వ్యవసాయ శాస్త్రవేత్తల వద్ద శిక్షణ పొందుతారని, అనంతరం తమ గ్రామాల్లో 125 మంది రైతులకు ప్రకృతి వ్యవసాయం పద్ధతులపై సూచనలు, మార్గదర్శకాలు అందిస్తారని వివరించారు.కార్యక్రమంలో రామడుగు సర్పంచ్ మజ్జిగపు నర్సిరెడ్డి, చింతగూడెం సర్పంచ్ తగుల అంజయ్య, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, వ్యవసాయ విస్తరణ అధికారి వి. దుర్గాభవాని మరియు రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్

రామన్నపేట, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):



రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ శ్వేత ప్రియాంక, గురువారం డిసిహెచ్ఎస్ చిన్నా నాయక్ తో కలిసి మర్యాదపూర్వకంగా నకిరేకల్ ఎమ్మెల్యే, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వేముల వీరేశం ను నకిరేకల్ లోని ఆయన నివాస గృహంలో కలిశారు. పూల బొకే ను అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యులు సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఆసుపత్రి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. మార్చి 2వ తేదీన అభివృద్ధి సలహా కమిటీ సమావేశం నిర్వహించి సమస్యల పై చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుందామని తెలిపారు.

# "బిఆర్ఎస్ పార్టీలో చేరికలు"



- కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో సబ్బండవర్గాలు ఆందోళన బాట పట్టాయి
- స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పదేండ్ల పాటు అభివృద్ధి మార్గంలో పరుగులు తీసిన తెలంగాణ..
- నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వల్ల సంక్షోభంలో కూరుకుపోయింది
- పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా
- నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**పి.ఏ.పల్లి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి)** ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం అంగడిపేట స్టేజీ వద్ద పార్టీ కార్యాలయంలో పి.ఏ.పల్లి మండలం మేడారం గ్రామానికి చెందిన10 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో చేరారు. పార్టిలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ 2 సంవత్సరాల పాలనలో సబ్బండవర్గాలు ఆందోళన బాట పట్టాయి అని ఆయన అన్నారు.స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పదేండ్ల పాటు అభివృద్ధి మార్గంలో పరుగులు తీసిన తెలంగాణ అని అన్నారు.నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వల్ల సంక్షోభంలో కూరుకు పోయింది అని తెలిపారు. ప్రజాపాలన అంటూ ఎన్నికల్లో ఊదర గొట్టిన హస్తం పార్టీ నేతలు తెలంగాణలో సమస్యలను చెప్పుకునేందుకు కూడా అవకాశం లేకుండా చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఎప్పుడో అటకెక్కించిన ప్రభుత్వ పెద్దలు బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన సంక్షేమ పథకాలకూ తిలోదక కాలిచ్చారు అని అన్నారు.నమ్మించి నట్టేట ముంచిన సర్కారుపై ప్రజల్లో అడుగడుగునా ఆగ్రహా వేశాలు పెల్లుబికాయి అని తెలిపారు.పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా అని అన్నారు.స్థానిక ఎన్నికలలో సత్తాచాటాలి అని పిలుపునిచ్చారు. రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలిపే పరిస్థితి వచ్చింది అని ఆయన అన్నారు.బడికి పోయే పిల్లల నుండి పింఛన్లు అందుకునే అవ్వా తాతల దాకా రోడ్లు ఎక్కారంటే ఆ ఘనత రేవంత్ రెడ్డిదే అని తెలిపారు.కేసీఆర్ బతుకమ్మ పండుగ వేల చీరెలు ఇచ్చిండు.కేసీఆర్ కిట్లు,న్యూట్రీషన్ కిట్లు ఇచ్చిండు,చెరువుల్లో చేపలు వేసిండు.గొర్రెలు ఇచ్చిండు కేసీఆర్ ప్రభుత్వం పోయాక అన్నీ పోయాయి అని అన్నారు.నేడు 10వేలు,రేపయితే 15వేల రైతు భరోసా అన్నరు.బోనస్ 500 ఇస్తడు అన్నడు ఎగ్గొట్టిండు అని అన్నారు. వృద్ధులకు 4వేల పింఛన్ ఇస్తా అని మాట తప్పిండు ఇచ్చే రెండు వేల పింఛన్ కూడా రెండు నెలలు ఎగ్గొట్టిండు అని గుర్తు చేశారు.పింఛన్లు దగా రైతులకు బోనస్ దగా,రుణమాఫీ దగా,తులం బంగారం దగా,విద్యార్థులకు జాబ్స్ దగా,మహిళలకు 2500 దగా,అన్నీ దగా ఎనుముల రేవంత్ రెడ్డి కాదు,ఎగవేతల రెడ్డి చీఫ్ మినిస్టర్ కాదు,చీటింగ్ మ్యాన్ అన్ని పంటలకు బోనస్ అని మోసం చేసిండు అని ఆయన తెలిపారు.కాంగ్రెస్ వికృత వైఖరి పట్ల గ్రామ గ్రామాన చర్చలు పెట్టాలి. ప్రజలు, రైతులు, యువత అందరికీ అర్థమయ్యేలా వివరించాలి అని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యెల్గురి వల్లపు రెడ్డి,మాధవ రావు,స్థానిక సర్పంచ్ వెంకటయ్య, తోటకూరి పరమేష్,బొడ్డుపల్లి మహేందర్, వంగాల కృష్ణా రెడ్డి,తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలు



**కల్లూరు ఫిబ్రవరి 19 (జనంసాక్షి)** కల్లూరు మున్సిపాలిటీ కార్యాలయం ప్రాంగణంలో ఖమ్మం ఎంపీ "రామ సహాయం రఘురాం రెడ్డి" జన్మదిన వేడుకలు కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్ పర్సన్ శీలం కోటేశ్వరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమక్షంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు రామ సాయం రఘురాం రెడ్డి జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి సంతాన వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ దారా రంగ, మండల కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కల్లూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఉస్మాన్ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అప్రమత్తంగా ఉండి ఆన్లైన్లో యూరియా బుక్ చేసుకోవాలి..

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ ( ఫిబ్రవరి 20) జనంసాక్షి:** రైతులు ఈ వారం రోజులు అప్రమత్తంగా ఉండి ఆన్లైన్లో యూరియా బుక్ చేసుకోవాలని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అగ్రికల్చర్ జెడి శ్రవణ్ కుమార్, స్థానిక వ్యవసాయఅధికారులు , కోపరేటివ్ అధికారులు,రైతులతో సమావేశం నిర్వహించి నియోజకవర్గంలో యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందిపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలో రైతులు యూరియా దొరకక పడుతున్న ఇబ్బందులను వారు జిల్లా కలెక్టర్ కు ఫోన్ ద్వారా వివరించడం. వచ్చేవారం రోజులు మిర్యాలగూడ నియోజకవర్గానికి ఎక్కువ యూరియాను కేటాయించాలని కోరడం జరిగింది అందుకు సానుకూలంగా స్పందించిన కలెక్టర్ రైతులకు సరిపడా యూరియాను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ లోని కాంగ్రెస్ నాయకులు, మండల వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు

## ఫర్టిలైజర్ యూరియా యాప్ రద్దు చేయాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా..!

**పి.ఏ.పల్లి,ఫిబ్రవరి 19(జనంసాక్షి )** తెలంగాణ రాష్ట్రంలో యూరియా యాప్ రద్దు చేయాలని గురువారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంగడిపేట క్రాస్ రోడ్డు కోదాడ – జడ్చర్ల ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు,దేవరకొండ శాసనసభ్యులు ధర్నాలో పాల్గొని,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన పడ్డట్టు ఉందని రైతులు యూరియా కోసం అరిగోస పడుతుంటే కనీసం ఈ ప్రభుత్వంలో చలనం లేదని కేసీఆర్ చెప్పినట్టు కాంగ్రెస్ పార్టీ ఆనాటి రోజులు తెచ్చింది రైతు రాజ్యం కాదు.. కాంగ్రెస్ పార్టీ దగా రాజ్యం అని,కాంగ్రెస్ పార్టీ కి ఓటేస్తే పాత రోజులు వస్థాయని కేసీఆర్ ఎప్పుడో అన్నారనీ గుర్తు చేశారు.కేసీఆర్ అన్న మాటనే నిజమైంది అని ఇప్పుడు రైతులు గుర్తు చేసుకుంటున్నారు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పు చేసాం అని బాధపడు తున్నారు.రైతులు.2 లక్షల రుణమాఫీ అన్నారు,రుణమాఫీ పూర్తిగా చేయకుండా రైతులను మోసం చేసారు15000 రైతు భరోసా అని చెప్పి ఉన్న రైతుబందు ఎగొట్టారు.వడ్లకు 500 బోనస్ అని చెప్పారు దాని ఊసే లేదు.వ్యవసయానికి 24 గంటల కరెంట్ అని చెప్పి రోజు నాలుగైదు సార్లు కోతలు పెడుతున్నారు.మహిళలకు 2500 ఏమయ్యాయి, తులం బంగారం ఎక్కడ పోయింది,ఇంట్లో అవ్వ తాత లకు ఇద్దరికీ ఇస్తామన్నా 4000 పెన్షన్ ఏమైంది ఫోన్ వాడడం సరిగ్గా తెలియని రైతులు ఆండ్రాయిడ్ ఫోన్లో ఫెర్టిలైజర్ ఈ యాప్ ని ఉపయోగించి ఓటీపీలు లాంటివి చేసి ఎలా యూరియాని బుక్ చేసుకోగలుగుతారు అని ప్రశ్నించారు.యూరియా యాప్ తో కాకుండా డైరెక్ట్ గా రైతులకు యూరియా అందించాలి,యూరియా యాప్ వల్ల రైతులు యూరియా విషయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ 90% మంది రైతులు ఫర్టిలైజర్ యాప్ ని అర్థం కావడం లేదని రైతులు ఇబ్బందులు పడుతున్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యెల్గురి వల్లప్ రెడ్డి,బీ ఆర్ఎస్ సర్పంచులు రాయనబోయిన శ్రీను,కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి,ఆడెపు నగేష్,గొంగడాల వెంకటయ్య, రమావత్ కీరు,కిషన్,అర్వపల్లి నరసింహ, దీపావత్ నరేందర్,మాదా సుధాకర్ గౌడ్,బొడ్డుపల్లి మహేందర్, రవికుమార్, వంగాల కృష్ణారెడ్డి,లోకేష్,అచ్యుత్ కుమార్, శ్రీను, వెంకటయ్య, గోవర్ధన్,పెద్దులు, మార్కు,బిఆర్ఎస్ గ్రామశాఖ, అధ్యక్షులు బిఆర్ఎస్ కార్యకర్తలు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ సభలో కెమికల్ ప్లాంట్ నిర్మాణం ఆపాలని కోరిన గ్రామ ప్రజలు

**చింతలపాలెం(జనంసాక్షి)** సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం, దొండపాడు గ్రామంలో జరిగిన గ్రామ సభలో ఇంటిగ్రెన్ ఫార్మా కెమికల్ ప్లాంట్ నిర్మాణం ఆపవలసిందిగా మండల తహసీల్దార్ మరియు గ్రామ పంచాయతీకీ పిర్యాదు చేస్తున్న యర్రడ్ల సుధాకర్ రెడ్డి మరియు చుట్టు ప్రక్కల రైతులు మరియు గ్రామ ప్రజలు,ఇప్పటికే రాకేమ్ కెమికల్ ప్లాంట్ మరియు జువారీ సిమెంట్ ప్లాంట్లలో వాడుతున్న వేస్ట్ కెమికల్ వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇంకా కొత్త ప్లాంట్ లు నిర్మాణం చేస్తే గ్రామంలో ఇంక ఉత్తర పొలం రైతులు వారి భూములలో వ్యవసాయం చేసే పరిస్థితి ఉండదని కావున ఎట్టి పరిస్థితులలో కెమికల్ ప్లాంట్ నిర్మాణం అడ్డుకుంటామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్,గ్రామ కార్యదర్శి,గ్రామ సర్పంచ్ చెన్నకేశి వెంకయ్య,ఉపసర్పంచ్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి,వార్డ్ సభ్యులు,గ్రామ ప్రజలు,వైద్యులు, ఆఫీసర్లు,ఏఎన్ఏం లు,ఆశ కార్యకర్తలు ,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# రైల్వే స్టేషన్ రోడ్ విస్తరణ పనులు వెంటనే పూర్తి చేయాలి - వై విక్రమ్



**ఖమ్మం, (జనంసాక్షి):** ఖమ్మం రైల్వే స్టేషన్ రహదారి వెడల్పు విస్తరణ పనులు ఇరువైపులా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం రైల్వే స్టేషన్ రోడ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ దాదాపు సంవత్సరం నుంచి రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి అని, ఇంతవరకు రెండు వైపులా రోడ్ విస్తరణ పనులు పూర్తి చేయకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు.నగరం అంతా విస్తరణ పెరగటం ఫలితంగా రైల్వే స్టేషన్ కు వచ్చే ప్రయాణికులు సంఖ్య రోజూ వేలాది మంది ఈ రోడ్ పై ప్రయాణం చేస్తున్నారు అని, ప్రధానంగా ట్రాఫిక్ సమస్య కూడా తలెత్తే పరిస్థితి ఏర్పడింది అని తెలిపారు. రోడ్ విస్తరణ చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేశామని, నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత రైల్వే స్టేషన్ రోడ్ కు మార్కింగ్ పెట్టి సంవత్సరం అవుతున్నా ఒకవైపు మాత్రమే షాపింగ్ కాంప్లెక్స్ కూల్చారు అని, రెండు వైపు రోడ్ విస్తరణ పనులు శ్రీనివాస్ థియేటర్ దగ్గరకు వచ్చిన తర్వాత పనులు నిలిచిపోయాయి అని ఆరోపించారు. ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లు కు లొంగకుండా రెండు వైపులా రోడ్ విస్తరణ చేయాలని డిమాండ్ చేశారు. సగం పనులు మాత్రమే చేయడం ఫలితంగా రైల్వే స్టేషన్ రోడ్ ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుంది అని ఆరోపించారు. తక్షణం కార్పొరేషన్ కమిషనర్, మేయర్, మంత్రి జోక్యం చేసుకుని రోడ్ విస్తరణ పనులు వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం ఏ జబ్బర్, దొంగల తిరుపతిరావు, భుక్యా శ్రీనువాసురావు, నాగులు మీరా, కార్పొరేటర్ యర్రా గోపి, బోడపట్ల సుదర్శన్, ఖయ్యాం, వజేనేపల్లి శ్రీనువాసురావు, నాజ మెహిరిన్నీసా బేగం , పి. నాగ సులోచన, కూరపాటి శ్రీనువాసురావు, ఇమామ్, భద్రం, పోతురాజు బాలరాజు , భాగం అజిత, నాగశెట్టి గిరి, బాబు , నాగరాజు , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన ఎరువులు అందించాలి

## సదాశివ పర్టిలేజర్స్ షాప్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్





**పి.ఏ.పల్లి/గుడిపల్లి,ఫిబ్రవరి 19 జనంసాక్షి)** గుడిపల్లి మండలం జి.భీమనపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సదాశివ పర్టిలేజర్స్ షాప్ ను బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులు అందించాలని ఆయన కోరారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలుగూరి వల్లపు రెడ్డి,మాధవ రావు,తోటకూరి పరమేశ్,ఎర్ర యాదగిరి,గోలి గిరి,కృష్ణా రెడ్డి, నర్సింహ,తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రి కి పది భారీ గేట్ల వితరణ





**మణుగూరు, ఫిబ్రవరి19 (జనంసాక్షి):** ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రోజురోజుకు పెరుగుతున్న ఓపీల సంఖ్య కారణంగా వాహనాల సంఖ్య పెరిగింది. అవుట్ పేషంట్ ఇన్ పేషంట్ల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది.ఇది గమనించిన ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్, నేత్ర వైద్యాధికారి జి. సంజీవరావు సరస్వతీ స్టీల్ ఓనర్ పివిఎన్ రాజు ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి 10 భారీ గేట్లని చేస్తానని హామీ ఇచ్చారు. గురువారం ఏరియా ఆసుపత్రికి పది భారీ కేడ్లను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తోంది. ఈ క్రమంలో పేషంట్ల సంఖ్య 400 నుంచి 600 వరకు పెరగడంతో ద్విచక్ర త్రి చక్ర వాహనాల సంఖ్య పెరిగి అడ్డగోలుగా పార్కింగ్ చేయటం వల్ల అత్యవసర సేవలకు వచ్చి రోగులకు ఇబ్బందికరంగా మారింది. ఇదే విషయాన్ని వ్యాపారవేత్త పివిఎన్ రాజు ను కలిసి సమస్య విన్నవించగా వెంటనే స్పందించి సహకారాన్ని అందించారు. వారికి ఏరియా ఆసుపత్రి వైద్యులు వైద్య సిబ్బంది తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి ఆర్ఎంఓ, డాక్టర్ గౌరీ ప్రసాద్,సరస్వతి స్టీల్ షాపు ఓనర్ పి వి యన్ రాజు, ఏరియా ఆసుపత్రి వైద్యులు ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాజుల పండుగ - ఊరంతా సందడి





**అన్నపురెడ్డిపల్లి ఫిబ్రవరి 19 (జనంసాక్షి)** భారతీయ సంప్రదాయంలో గాజులకు ప్రత్యేక స్థానముంది. మహిళలు గాజులు ధరించడం ఐదో తనానికి ప్రతీకగా భావిస్తారు. గాజుల పండుగ అంటే తమ స్నేహితులు ఒకచోట చేరి గాజులు వేసి తమలోని ప్రేమను వ్యక్తపరచడం అలాంటి కార్యక్రమం ఈ మధ్యకాలంలో ఎక్కువ చూస్తున్నాం. పది మంది స్నేహితులు కలిసి ఈ కార్యక్రమాన్ని చేసుకుంటున్నారు.అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని గుంపెన గ్రామ పంచాయతీ కే కాలనీ మహిళలు అంతా కలిసి ఒకే చోట చేరి గాజుల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఉన్న వృద్ధులు, మహిళలు, యువతులు దాదాపుగా 25 మంది ఒక్కదగ్గర చేరి ఉత్సాహంగా గాజులు పండుగా జరుపుకున్నారు. ముందుగా మెహందీ కార్యక్రమం అనంతరం పసుపు, కుంకుమ కార్యక్రమం ఆ తర్వాత గాజుల పండుగ నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం దాండియా ఆటలాడుతూ ఆట పాటలతో ఆహ్లాదంగా గడిపారు.

# అసంపూర్తిగా మిగిలిపోయిన రహదారి పనులను ప్రారంభించాలి

## తాసిల్దార్ కు వినతి పత్రం

**పెనుబల్లి, ఫిబ్రవరి 19(జనంసాక్షి)** మండల పరిధిలోని లంకాసాగర్ క్రాస్ రోడ్ నుండి లకాసాగర్, లకాసాగర్ నుండి ముత్తగూడెం, కృష్ణాజిల్లా తిరువూరు వెళ్లే రహదారి నిర్మాణపనులు అసంపూర్తిగా మిగిలిపోయాయని తక్షణమే ప్రారంభించాలని గురువారం లంకాసాగర్ మాజీ సర్పంచ్, బి ఆర్ ఎస్ నాయకులు మందడపు అశోక్ సిపిఎం నాయకులు చలమాల విటల్ ఆధ్వర్యంలో తాసిల్దార్ వీరభద్ర నాయక్ కు వినతి పత్రాన్ని అందించారు. గత మూడేళ్లుగా అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడం వల్ల షుమారు ఎనిమిది గ్రామాల ప్రజలకులకు, రవాణా సౌకర్యానికి తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని చలమాల విఠ్ఠలావు, మందడపు అశోక్ బీటీ రహదారి పనులు తక్షణమే ప్రారంభించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు కంకర్ తేలిన రహదారిపై రవాణా చేయడం వల్ల వాహనాల టైర్లు పగిలిపోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రహదారి పూర్తిగా పాడైపోవడం వలన ఆర్టీసీ బస్సులు కూడా నడవట్లేదని ఈ సందర్భంగా తాసిల్దార్ కి వివరించారు. సింగిల్ గా ఉన్న బీటీ రహదారిని డబల్ రోడ్డు గా మార్చేందుకు మూడు ఏళ్ల క్రితం రహదారి నిర్మాణ పనులు చేపట్టారని, ఆ రహదారిని అసంపూర్తిగా వదిలేయడం వల్ల లంకాసాగర్ నుండి తిరువూరు కి వెళ్లే గ్రామాల మధ్య ప్రజలు రోడ్డు వెంబడి కంకర నుండి వెలువడుతున్న దుమ్ము, ధూళితో అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. రహదారి టెండర్లు దక్కినీచుకున్న కాంట్రాక్టర్ బిల్లులు రావడం లేదనే సాకుతో ఏళ్ల తరబడి రహదారి పనులు చేపట్టకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే అధికారులు స్పందించి రహదారి నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ని కోరారు.



# షాదీ ఖానాకు ఏడు కుంటల ప్రభుత్వ స్థలం కేటాయింపు



**కల్లూరు ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** కల్లూరు పట్టణంలోని నూతన షాది ఖానా పక్కన గల ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు చెందిన 7 కుంటల ప్రభుత్వ స్థలాన్ని షాది ఖానాకు పార్కింగ్ కోసం కేటాయిస్తూ జిల్లా ముస్లిం మైనార్టీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజహిద్,కి తహసిల్దార్ పులి సాంబశివుడు గురువారం పత్రాలు అందజేశారు. ఇటీవల షాదీఖానా ప్రారంభం సమయంలో రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, దృష్టికి ముస్లిం మైనార్టీ నాయకులు షాది ఖానా పక్కన ఖాళీగా ఉన్న ఏడు కుంటల స్థలాన్ని కేటాయించాలని కోరుతూ వారి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన రాష్ట్రరెవెన్యూ గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే రాగమయి కృషి ఫలితంగా స్థలాన్ని కేటాయించారని ముస్లిం మైనార్టీ నాయకులు హర్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ షేక్ ఉస్మాన్ , ఇందిరమ్మ కమిటీ మెంబర్ షేక్ బాజీ భాయ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇబ్రహీం , అమీరుద్దీన్ , షేక్ అఫ్రోజ్ , షేక్ సమీర్, మసీద్ కమిటీ మెంబర్స్ హనీఫ్ ,బడే,సుభాని , రావుఫ్, ఎస్ కే కమ్లి ,ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

# కొర్రతండాలో మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన



**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** మహిళా సాధికారితకు పెద్దపీట వేస్తున్న ప్రజా ప్రభుత్వం. తాజాగా మహిళా సంఘాలకు సమాఖ్య భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలకు శాశ్వత వేదికగా ఉండేలా భవనాలు నిర్మించే విధంగా ప్రణాళికలు రూపొందించింది. ప్రతీ గ్రామంలో మహిళా పొదుపు సంఘం సమాఖ్య భవనాన్ని నిర్మించనుంది. మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుండటంతో మహిళా సమాఖ్య భవనాలకు శంకుస్థాపనలు ప్రారంభమయ్యాయి. కొండమల్లేపల్లి మండలంలో 31 సంఘ బంధాలకుగాను 20 భవనాలు మంజూరయ్యాయి. ఒక్కో భవన నిర్మాణానికి సుమారు 10 లక్షలు వెచ్చించనున్నారు. మండల పరిధిలోని కొర్రతండ గ్రామ పంచాయతీలో సుమారు పది లక్షల వ్యయంతో నిర్మిస్తున్న మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి గురువారం సర్పంచ్ బుజ్జి లక్ష్మణ్ నాయక్, ఉపసర్పంచ్ కొర్ర నాగరాజు నాయక్ ఆధ్వర్యంలో శంకుస్థాపన జరిగింది. అనంతరం ఏపీఎం యాదయ్య మాట్లాడుతూ మహిళా సమాఖ్య భవనం నిర్మాణంతో మహిళా సంఘాల కార్యకలాపాలకు సౌకర్యం కలుగుతుందని గ్రామాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొర్ర లచ్చిరాం నాయక్, పిఆర్ ఏఈ ఇందిరాలాల్, సిసి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, సంఘ బంధం అధ్యక్షురాలు రాణి, వార్డు సభ్యులు కొర్ర నీలా కిషన్ నాయక్, కొర్ర భీమా నాయక్, కొర్ర రాణీ దేనా నాయక్, కేతావత్ పద్మ వశ్య నాయక్, గ్రామ పెద్దలు కొర్ర కోమ్య నాయక్, బధ్య నాయక్, నాను నాయక్, బాలునాయక్ గ్రామపంచాయతీ సిబ్బంది, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రం అంబేద్కర్ ప్రధాన సెంటర్ లో అన్నపురెడ్డిపల్లి మండల(టిడబ్ల్యూజెఎఫ్) ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుంజా వెంకటేష్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.



**మణుగూరు, జనంసాక్షి:**
చత్రపతి శివాజీ మహారాజ్ 369వ జయంతి సందర్భంగా మణుగూరు మండలంలో బిజెపి నాయకులు. చత్రపతి యువసేన ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.



చంద్రుగొండ మండల లో చత్రపతి శివాజీ 346వ జయంతి పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చంద్రుగొండ ప్రధాన సెంటర్లో చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రధాన సంఖ్యలో బైక్ ర్యాలీ నిర్వహించారు.



హాలియా పట్టణంలో ఛత్రపతి శివాజీ మహారాజ్396వ జయంతి వేడుకలను ఆర్యక్షత్రియ సంఘం, ఛత్రపతి శివాజీ యూత్ కమిటీ సభ్యులు సంయుక్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శివాజీ విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు సమర్పించారు. అనంతరం పాలాభిషేకం నిర్వహించి మహారాజ్‌కు భక్తిశ్రద్ధలతో వందనం చేశారు. తరువాత పట్టణ ప్రధాన వీధులలో శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. జై శివాజీ నినాదాలతో పట్టణం మారుమోగింది.



భారతీయ పరాక్రమానికి ధైర్య సాహసాలకు నిలువుటద్దం స్వరాజ్య స్థాపకుడు చత్రపతి శివాజీ అని తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు, గురువారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ జయంతి దేశ ప్రజలందరికీ ఎంతో గర్వకారణం అన్నారు, శివాజీ చూపిన పరాక్రమం, దూర దృష్టి, ప్రజల పట్ల ఆయన చూపిన ప్రేమ, దేశ ప్రజలు మరువలేరు అని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలుకల మంజుల వెంకన్న, గ్రామ ఉప సర్పంచ్ అన్న బోయిన శ్రీకాంత్, మురళి, కొండ సాయి, తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

**మరాఠా యోధుడు, హిందూ ధర్మ రక్షకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు చండూరు పట్టణంలో గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. శివాజీ జయంతిని పురస్కరించుకుని స్థానిక యువత భారీ ఎత్తున శోభాయాత్రను నిర్వహించారు.**





## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన దోతిగూడెం సర్పంచ్ జంగయ్య

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 19 (జనం సాక్షి):**
మండలంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై, మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో దోతిగూడెం గ్రామ సర్పంచ్ యాట జంగయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. జంగయ్యతో పాటు 2వ వార్డు సభ్యురాలు ముద్దం నిర్మల మల్లయ్య, ఎలమోని అంజయ్య, సొప్పరి సత్తయ్య, యాట నర్సింహ, పగిల కృష్ణారెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ముద్దం శేఖర్, గుర్రం సత్యపాల్ రెడ్డి, అంతమ్మగూడం ఉపసర్పంచ్ బండ మురళి, రావుల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన మినీ నైట్ క్రికెట్ టోర్నమెంట్

**సూర్యాపేట(జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎస్ఎన్ ఫౌండేషన్,అడ్డా యూత్ ఆధ్వర్యంలో మినీ నైట్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 6 గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్ కు ముఖ్యఅతిధులుగా కౌన్సిలర్లు చిరివెళ్ళ లక్ష్మీకాంతమ్మ వెంకటేశ్వర్లు, కొణతం రాజేష్ రెడ్డి హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. ఇలాంటి టోర్నమెంట్ లు ఆర్గనైజ్ చేసి యూత్ ను క్రీడల వైపు ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డా యూత్ సభ్యులు, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులను పరిశీలించిన సర్పంచ్ సంతోష్ యాదవ్



**మర్రిగూడ, ఫిబ్రవరి 19 (జనంసాక్షి)** మర్రిగూడ మండలంలోని యరుగండ్లపల్లి గ్రామ పంచాయతీ నందు, జరుగుతున్న ఉపాధి హామీ పనులను, సర్పంచ్ వల్లల సంతోష్ యాదవ్ గురువారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు.. నేరుగా కూలీలను కలిసి పనుల ప్రాముఖ్యతను వివరిస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఉపాధి కల్పనకై ఈ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చారని వివరించారు. పని ప్రదేశాలలో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారం గురించి తెలుసుకున్నారు. వీరి వెంట పంచాయతీ సెక్రటరీ శ్రవణ్, ఫీల్డ్ అసిస్టెంట్ వల్లంల శ్రీశైలం, ముత్తు ఉన్నారు.